THE LARGEST CIRCULATED POLITICAL DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	1 పైసలు
ఆదివారం సంచిక	16 పైసలు

మూడు నెలలకు అక్కువ చందా తీసుకోబడదు.

Estd 1926 102064 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H 92

సంపుటి: 19 సంచిక: 84 ** హైదరాబాదు, శనివారం 2-4-1966 ** 4 పేజీలు 7 పైసలు

వంటకు "నీరే" ఇంధనం

మద్రాసు, ఏప్రిల్ 1: నీటిని భేదించి, ఉదజని ప్రాణవాయువులను విడదీసి ఉపయోగించే సిద్ధాంతాన్ని కనుగొని, ప్రాథమిక పరిశోధనలో ఒక్క భారతీయులకే దక్కింది. మూడు బదులు నీటిని ఇంధనముగా ఉపయోగించే డ్యుంటేరియం హాట్ ప్లేట్: మ్ కుక్కర్ ను ఇటీవల ది ఇనెక్షన్స్ ప్రమోషన్ ట్రస్టు వారు తయారు చేశారు. దీని వెల 45 రూపాయలు. దీనిని గతవారం మద్రాసు పాంధిక సంక్షేమ మండలి వారు ప్రత్యేక అతిథులకు ప్రదర్శించారు. (యు-పి-యస్)

యూనివర్సిటీల చట్టాలకు మార్పు
సవరణ బిల్లులు ఆమోదం

విద్యావిషయాలపై ప్రభుత్వం ఆదేశాలిచ్చే నిబంధన తొలగింపు

రాష్ట్రశాసనసభ వాయిదా

హైదరాబాదు, ఏప్రిల్ 1

ఆంధ్ర, ఉస్మానియా, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాల చట్టాలను మరికొంత సవరించి ఈవేళ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మూడు బిల్లులు ఆమోదించబడ్డాయి.

అనంతరం రాష్ట్ర శాసనసభ సమావేశం కాలనిర్ణయము లేకుండా వాయిదాపడింది.

ప్రస్తుత శాసనసభా సమావేశంలో మూడు యూనివర్సిటీలచట్టాల్ని సవరిస్తూ బిల్లులుఆమోదించబడ్డాయి. అవి చట్టాలుగా అమల్లోకి వెళ్ళాయి. ప్రభుత్వపైన విద్యావిధానాలకు సంబంధించిన అంశాలనుగురించి యూనివర్సిటీలకు ప్రభుత్వం ఆదేశాలివ్వవచ్చునని ఆ చట్టాలలోగల నిబంధన తొలగించబడింది. ప్రస్తుత సమావేశంలో ఆమోదింపబడిన చట్టాలలోని ఈ నిబంధన వివాదాలకు తెచ్చింది, యూనివర్సిటీచట్టాలు, అంతర్విశ్వవిద్యాలయబోర్డు ప్రతిపత్తులు ఈనిబంధన వ్యతిరేకించాయి. విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి ధ్వంసమౌతుందని వారుఅభిప్రాయాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వముతో సంప్రదించిన అనంతరం శ్రేష్ఠ విద్యాశాఖ, యూనివర్సిటీ గ్రాంట్లకమిషన్ కూడా ఈ నిబంధన తొలగించాలని సలహాఇచ్చింది.

నేడు ఈ చట్టాలలోని నిబంధన తొలగింపు సవరణ బిల్లులవలె చర్చ సందర్భంగా యూనివర్సిటీల సమగ్ర బిల్లును ప్రవేశపెట్టాలని ప్రతిపక్షము వారు కోరారు. పెట్టాలి, పండితోట్లను ప్రశాంతమ్మ ప్రాతిపదిక ఇచ్చాలని కైస్ ఛాన్సలర్‌ను ఎన్నుకోవాలనీ కూడా వారు కోరారు. యూనివర్సిటీ లవలె దత్యాన్ని రేయించే పాత్రు ప్రభుత్వాన్నిబంధించు నిబంధనను శ్రీ బిల్లలమర్రి శ్రీనివాసులు విమర్శించారు. విద్యా కమిషన్ నివేదిక అందే దాకా ప్రభుత్వం ఆగితే బాగుండేదని శ్రీ కృష్ణ (కమ్యూ) అన్నారు. మన ప్రభుత్వాలు మంచి పనులన్నీ ఆకరుతణంలో చేస్తూ టాయని పేర్కొని సవరణ బిల్లుల్ని సేవల్ డెమోక్రాట్ల వాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం అభినందించారు. శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య (స్వ) మాట్లాడుతూ చిన్నదిన్న దేశాలే తమ దేశభావన పరిపాలన కొనసాగుతుంటే భారత దేశము ఇంకా యూనివర్సిటీ విధానస్థాయిలో కూడా విదేశీభాష మీద ఆధారపడుతున్నందుకు విచారపడ్డారు.

విద్యామంత్రి శ్రీ బిలరామిరెడ్డి జవాబుదేబుతూ యూనివర్సిటీ స్థాయిలో బోధనాభాషగా తెలుగుప్రవేశపెట్టేందే అధికారాలు ప్రభుత్వానికి ఉన్నా నీ అయినా ఇదంతా జరిగే దాని కి కాలవ్యవధి అవసరమనీ అన్నారు. కైస్ ఛాన్సలరును ఎన్నికల్ద్వారా నిర్ణయించే పద్ధతిలో కొన్ని ఇబ్బందులున్నాయనీ ఈ ఎన్నికపద్ధతికి ఒప్పుకొని సమర్థులయిన విద్యావేత్తలు అధ్యక్షులుగా రావాలనీ శ్రీ బిలరామిరెడ్డి అన్నారు యూనివర్సిటీ చట్టాల్లో యూనివర్సిటీల స్వాతంత్ర్య ప్రతిపత్తిగురించే అవకాశాలేమీలేవని కూడా ఆయన ప్రస్తావించారు.

ప్రతిబ్లాకునుండి 5 వేలు
కాంగ్రెసు ఎన్నికల నిధి

ఏప్రిల్ 10న ఢిల్లీలో ప్రదేశ్ అధ్యక్షులు,ముఖ్యమంత్రులసమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

సాధారణ ఎన్నికలకు ప్రచారము జరిపే కార్యక్రమాన్నిగురించి ఎన్నికల నిధి వసూళ్లనుగురించి పరిశీలించేందుకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె కామరాజ్ ఏప్రిల్ 10వ ఢిల్లీలో ప్రదేశ్ కమిటీల అధ్యక్షుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. కేంద్ర మంత్రి ఏర్పాటుచేసిన ముఖ్య మంత్రుల సమావేశం నిమిత్తం రాష్ట్రాల ముఖ్యమంత్రులు డా ఢిల్లీలోనే ఉంటారు కాబట్టి వారుకూడా ఈ సమావేశానికి హాజరౌతారు.

ప్రతిబ్లాకు కమిటీవారు ఎన్నికల నిధికి 5వేలు వసూలుచేయాలని టార్గెట్ నిర్ణయించ బడగల దనుకుంటున్నారు.

నెక్కొండలో విద్యుద్దీపాలు

శ్రీ కె. వి. ప్రారంభోత్సవం

వరంగల్, ఏప్రిల్ 1

రాష్ట్రవిద్యుత్శక్తిశాఖాధ్యక్షుడు శ్రీ కె. వి. వరదారావు నెక్కొండ గ్రామంలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరిపారు.

రాష్ట్రంలో విద్యుదుత్పత్తి పరిస్థితి బాగా, అత్యధికంగా అభివృద్ధి చెందుతుందనీ కాగా అన్నటికి విద్యుత్శక్తి కొరతతొలగిపోతుందనీ ఆయనచెప్పారు. క్రిందటేడు ఆంధ్రలో 4200 గ్రామాలకు, తెలంగాణాలో 1200 గ్రామాలకు విద్యుచ్ఛక్తివల్లయి జరిగిందనీ వాళ్లో వ్రజాలోగా కాలంలో 5 వేల గ్రామాలకు విద్యుత్తు లభించవలసి ఉన్నదనీ శ్రీ కె. వి. తెలిపారు.

8 హెచ్. పి. బేబీ ట్రాక్టరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

5, 10ఎకరాల వ్యవసాయ క్షేత్రాలందు ఉపయోగించటానికి అనువుగా మాటికి నూరుపాళ్ళు మన దేశములో తయారయిన విడిభాగాలు ఉపయోగించి, ఎస్కార్ట్స్ పారిశ్రామిక సంస్థ 8 అశ్వగతిగల బేబీ ట్రాక్టర్లను ఉత్పత్తి చేస్తున్నది.

ప్రస్తుత మన దేశంలోని వ్యవసాయ క్షేత్రాలలో 10 అశ్వగతిగల చిన్న తరగతి రష్యన్ ట్రాక్టర్లు ఉపయోగించబడుతున్నాయి. (యు-పి-యస్)

విశాఖలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాల్సిన అవసరం

లాల్ బహద్దర్ స్టేడియం అంకితోత్సవంలో ఎల్లరి విపులీకరణ

స్వర్గీయ శాస్త్రి వాగ్దానం పాటించబడుతుందని శ్రీ కామరాజ్

హైదరాబాదు, మార్చి 31

దేశంలోని వివిధ రాష్ట్ర శాసనసభల్లో అడుగుతున్న వ్యవహారాల తీరు తెన్నులు దేశానికి గౌరవ ప్రతిష్ఠల్ని తేకోవు సరికదా భారతదేశం భిన్నాభిప్రాయ శీలాలతో సతమతమవుతున్నదనికొన్ని విదేశాలు అనుకొనేందుకు తోడ్పడుతాయనీ మన దేశం పడిపోతుందోనని కొన్ని దేశాలు విభ్రాంతపడుతున్నాయనీ కేంద్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ హెచ్చరించారు మన కీలుబొమ్మలన్నీ వ్యర్థమైన అంశాలకు చెందినవేనని విదేశాలవారు గమనించడంలేదంటూ శ్రీ కామరాజ్ ప్రజలు కూడా ఈ విధేయాలు భారీయెత్తున ప్రజ్వరిల్లుతున్నట్లను కోరాదన్నారు

నేటి ఉదయం శ్రీ కామరాజ్ భవిష్యత్ మైదాన్ స్టేడియానికి "లాల్ బహద్దర్ స్టేడియం" అని నామకరణం చేశారు. ఈ సందర్భంగా స్టేడియంలో జరిగిన పెద్ద బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ స్వర్గీయ లాల్ బహద్దర్ శాస్త్రి శేషమిస్తూ ప్రపంచ శాంతికాయనను ఉద్ధరించాడు శాంతి ఉన్నప్పుడే ప్రగతి పథకాలు అమలుజరుగుతాయని అన్నారు. గహించిన వ్యక్తి శాంతిలో పరమే కాశ్మీరుకెళ్ళి ఆయన కాలధర్మం సాధించారు. ఆయన మృతితో అనుకున్న వాతావరణాన్ని మనం పాడించకోకపోయాం. ప్రస్తుత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్వర్గీయ శాస్త్రి వదిలివెళ్ళిన పనిని పూర్తిచేస్తుందని ఆశిస్తున్నాను అని శ్రీ కామరాజ్ అన్నారు.

ఉక్కు కర్మాగారం ప్రస్తావన

ముఖ్యమంత్రి శ్రీ కామ (బ్రహ్మానంద రెడ్డి అతకుపూర్వం మాట్లాడుతూ లాల్ బహద్దర్ శాస్త్రి నగరంలో అకస్మాత్తుగా స్టేడియంలో ప్రవేశించినప్పుడు అదో ఉక్కు కర్మాగారం విశాఖపట్నంలో స్థాపించండగలదని కాంగ్రెసు వాగ్దానాన్ని ప్రస్తావించిన విషయం ముచ్చటిస్తూ శ్రీ కామరాజ్ స్వర్గీయ ప్రధాని మంత్రి వాలు అరుపవమన్నట్లు న్యూయార్క్ విలేకరులకు ఆమె స్పష్టంచేశారు. విట్నాం సమస్యపై అమెరికా జైళ్లలోని తాను అవగాహన చేసుకున్నామన్నారు. విట్నాం సమస్యపై శ్రీమతి ఇందిరా గాంధి బ్యారాజాన్సన్ రష్యా ప్రధాని తోపికోవ్‌తో కూడా సంప్రదించేదైనా వచ్చి పంపేశం తంపుతున్నట్లు తెలిసి వెళ్లాలి వాడేకు

అసల ఇప్పుడు కాశ్మీర్ సమస్య లేనేలేదు

పాకిస్తాన్ ప్రవర్తనవల్ల సమితి తీర్మానాలకే కాలదోషం పట్టిందని న్యూయార్క్‌లో భారత ప్రధాని శ్రీమతి ఇందిర విస్పష్ట ప్రకటన

న్యూయార్క్, ఏప్రిల్ 1

అసహజమైన రాజకీయ సైనిక వ్యవహారాలను గురించి ఊహించుకుంటూ ఎవరికి సహాయంచేస్తే ఎవరి లాభం ఎలా మారుతుందోనని సందేహిస్తూ వ్యవహరించడంద్వారా పరిస్థితుల్ని మరింత తీవ్రతరం చేయవద్దని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇండియా పాకిస్తాన్ దేశాల స్నేహితులకు వారందరికీ విజ్ఞప్తి చేసింది.

విన్న శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం న్యూయార్కు నగరంలోని వివిధసంస్థల ప్రతినిధులు వెయ్యిమంది కలిసి ఆమెకు విందుఇచ్చారు. ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ కూడా హాజరైనారు.

గతసెప్టెంబరులో పాకిస్తాన్ కాశ్మీరు మీద జరిపిన దాడివల్ల ముమ్మరమైన రాజ్యసమితి కాశ్మీరునుగురించి చేసిన తీర్మానాలన్నీ కేవలం ప్రాచీనకాలపు పాపిహత్యంగా మాత్రం మిగిలిపోయాయని శ్రీమతి ఇందిరాగాంధి అభివర్ణించారు. ఇండియాపట్ల వైరా శత్రుభావం, పాకిస్తాన్ తో వైరా చేతులు కలుపడం మున్నగు సంఘటనలవల్ల కొత్త పరిణామాలే పరిస్థితులు మారిపోయాయని చెప్పుకొంటూ శ్రీమతి ఇందిరాగాంధి పాకిస్తాన్‌కు వైరా ఆయుధసహాయం పట్ల ఆందోళన వ్యక్తపరిచారు. వైరా వల్ల రాజకీయ ప్రమాదమే ఉందిగాని సైనిక ప్రమాదం అంత ఉండబోదని గానీ ప్రజాస్వామ్య సిద్ధాంతానికిట్టు బడిఉన్న భారతదేశం వైరాతో తన 3వేల మైళ్ళ సరిహద్దుల రక్షణ రూపములో పన్నులు నిలబడుతున్నదనీ శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. భారతదేశం కాశ్మీరుపై తుపాకులు పేల్చినప్పుడు కాశ్మీరు సమస్యపై ఇండియా-పాకిస్తాన్ సంబంధాల మాట వచ్చినప్పుడు కాశ్మీరు పేర్కొని రెండుదేశాలమా పరిసమాప్తంచేసి మాట్లాడడంలో పాలు పోయిందనీ తమవాడు రెండుదేశాలమధ్య సంబంధాల్లో కాశ్మీరు కారణం కాదనీ శ్రీమతి ఇందిరాగాంధి స్పష్టపరిచారు. 1947ఆగస్టు15న ఇండియా పాకిస్తాన్‌లు స్వతంత్రరాజ్యాలు అవతరించినప్పుడు కాశ్మీరు సమస్యలేనేలేదు.

అతరాత పాకిస్తాన్ దాడితో అది ఉత్పన్నం చేయబడింది అప్పట్లో దాడిదారుల్ని తొలగించిన విక్షుబ్ధ ప్రదేశాలకు ఇండియా మాదిరించింది బహుళరాజ్యసమితి బట్టుకుంది. కాబట్టి ఇంతవరకూ సరిపరేలేదు కాబట్టి ప్రతి పైట్ జరుగలేదు పరిస్థితి యథాతథంగా ఉంచుతూ కాశ్మీరుమీద మళ్ళీ పాకిస్తాన్ దాడిచేసింది కనుక ఇప్పుడు పైట్ మాట మాట్లాడే అవకాశం కూడా పోయింది. సమితి తీర్మానాలకు కాలదోషం పట్టినట్లయింది ఇండియాను. వైరా మండి లడక్ ను రక్షించుకోవాలి కాశ్మీరు అత్యవసరము అని శ్రీమతి గాంధి వెల్లడించారు ఈ పరిస్థితులలోనైనా పాకిస్తాన్ తో శాంతిగా కాము వాంఛిస్తున్నట్లు ప్రధాని శ్రీమతిగాంధి అన్నారు

కాశ్మీరుంటు ఒప్పందాన్ని వ్యతిరేకించిన ఒకేఒక దేశంవైరా అంటేచెబుతూ శ్రీమతి ఇందిరాగాంధి వైరా పాకిస్తాన్‌కు సైనిక ఆయుధ సహాయం చేస్తున్నదనీ ఎక్కడైనా కల్లోలము రెచ్చగొట్టడమే వైరా ఉద్దేశమనీ వివరించారు.

శ్రీమతి ఇందిరాగాంధి అమెరికా పర్యటన సందర్భంగా వాషింగ్టన్ లోను న్యూయార్కులోను కూడా పత్రికలు ఎంతో అనుకూలభావం గౌరవస్ఫూర్తి, అవగాహన సరళ వెల్లడించాయి.

భారతదేశానికి 1 బిలియన్ డాలర్ల విలువచేసే ఆహారధాన్యాల సహాయం అందజేయడానికి అనుమతించాలని సెనెటు జాన్సన్ అమెరికా కాంగ్రెసుకు చేసిన సూచనను పత్రికలన్నీ అభినందించాయి-

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బర్కుకంట్రోల్ వ్యవహారాలకు సంబంధించిన ఒక్కవయిటేటు సంస్థకు సంబంధించిన మిస్తూ భారతదేశంలో జనాభాపెరుగుదల సమస్యపట్ల ఆందోళన వ్యక్తపరిచారు-వచ్చేవేళ్ళలో భారత దేశంలో జనాభాలోటు వెయ్యికి 40నుండి 25కు తగ్గించేందుకు భారీభార ప్రణాళిక పెట్టుకున్నట్లామె తెలియజేశారు-

న్యూయార్క్‌లో వేడామె సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంటుమ కలుస్తున్నారు-

తిరుగు ప్రయాణంలో ఆమె లండనులో ఆగినప్పుడు బ్రిటిష్ ప్రధాని విల్సన్ ఆమెకు విందుచేసి పనిగలోచనలుజరుపుకొన్నారు-ఆమె తర్వాతప్రతిపక్ష నాయకుడు శ్రీ టోరీ కూడా ఆమెతో మాట్లాడారు-

నేడే మాస్కోకు భారత ప్రధాని రాక

మాస్కో, ఏప్రిల్ 1

ప్రపంచ పరిస్థితి భారత ఆహార ఆర్థిక అవసరాలపై సోవియటు నాయకులతో సంప్రదించుటకు భారత ప్రధాని శ్రీమతి గాంధి రేపు ఇక్కడికి వస్తున్నారు.

శ్రీమతి గాంధి రేపు లండనులో బ్రిటిషు ప్రధాని విల్సన్‌తో మధ్యాహ్న భోజనం చేస్తారు. వీరు రేపు మాస్కో లో గడిపి ఆదివారం ఢిల్లీకి బయలు దేరగలరు.

హైదరాబాదు-మద్రాసు ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌కు ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 1

హైదరాబాదు, మద్రాసుల మధ్య కొత్తఎక్స్‌ప్రెస్ ట్రైయినుకు నేడు డివిజనల్ మేనేజరింగు డైరెక్టరు ఎ. ఆర్. సుందరరాజను హైదరాబాదు స్టేషనులో ప్రారంభోత్సవం చేశారు. ఈ రైలు బండిలో గుంటూరు రేడియోటలకు నేరుగా వెళ్ళి పోగలుంటాయి. ఈ కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు హైదరాబాదు మద్రాసు మధ్యగల 789 కిలోమీటర్లను 19గంటల వలుకని విముసాలలో వెళ్ళగలదు హైదరాబాదులో ఉదయం 8-10నిముసాలకు బయలుదేరి మరుసటి రోజు మద్రాసు మరుసటి రోజు ఉదయము 9-50నిముసాలకు చేరుతుంది. తిరుగు ప్రయాణములో మద్రాసులో ఇది సాయంత్రం 4-30 గంటలకు బయలుదేరి హైదరాబాదుకు మరుసటిరోజు 12-15నిముసాలకు చేరుతుంది దీనిలో 24బెర్తులుగల మొదటి తరగతి బోగి 32స్లీపర్లు48సీట్లుగల 2వతరగతి బోగి 54బెర్తులు 8సీట్లుగల రెండువరుసలుగల మూడవతరగతి బోగి ఒక్కొక్కదానిలో 72సీట్లుగల మూడు మూడవ తరగతి బోగీలు ఇవిగాక 75సీట్లుగల మూడవ తరగతి పెట్టె రేడియోటకు మొదటి తరగతి మూడవ తరగతి భాగాలుగల ఒక బోగి గుంటూరుకు దీనిలో ఉంటుంది-

మధ్యప్రదేశ్ మంత్రి వర్గాన్ని తొలగించాలని మెమొరాండం

భోపాల్, ఏప్రిల్ 1

జనరల్ సమస్యపై మధ్యప్రదేశ్ పరిస్థితిమంత్రివర్గాన్ని గద్దెదిగాలని కోరుతూ గవర్నరు కె. వి. రెడ్డికి మధ్యప్రదేశ్ శాసనసభలోని 80కుండి ప్రతిపక్షపక్షాలు ఒక మెమొరాండాన్ని అందజేశారు.

విశిష్ట ఎన్నికలలో లేబర్ పార్టీకి విజయం

లండన్, ఏప్రిల్ 1

బ్రిటిషు జనరల్ ఎన్నికలలో లేబరు పార్టీ కన్సర్వేటివు పార్టీపై మన విజయాన్ని సాధించినది.

630 స్థానాలలో ఇప్పటి వరకు 621 స్థానాల ఫలితాలు వెల్లడి అయినవి- వారి వివరాలు ఇవి:

లేబర్ పార్టీ 362 స్థానాలు (50 స్థానాలు కొత్తగా గెల్చుకున్నవి ఒక స్థానాన్ని తుపార్టీ కోల్పోయింది) కన్సర్వేటివ్స్ 249స్థానాలు (కొత్తగా గెల్చుకున్న స్థానాలు లేవు. కోల్పోయినవి 51) లిబరల్స్ 9 స్థానాలు (గెల్చుకున్నస్థానాలు చాలుగుకోల్పోయినవి రెండు) ఏపార్టీకి చెందనివారు, ఒకరు-

ఈ దు కా ర క్

8-4-66 శుక్రవారం ఉ॥ 11-00 గంటలకు గొప్ప విడుదల

కావ్యమైన పాటలు, మనోహరమైన నృత్యాలతో నిండిన మనోజ్ఞమైన చిత్రం

వీనస్ పిక్చర్స్: (మద్రాసు)

* సూరజ్ *

(టెక్నికలర్)

కా॥ వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అశోక్, ముంతాజ్, జానీవాకర్, జాగిర్దార్, లలితాపవార్, దేవిక, ఆగ.

దర్శకత్వం: టి. ప్రకాశరావు

సంగీతం: శంకర్-జైకిషన్

జమ్‌ఖుద్ మహల్ (వర్ కండిషన్డు), హైదరాబాద్

మినర్వా సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30

సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ సర్వీసుల సహాయార్థం "సూరజ్" చిత్రప్రదర్శనం సమర్పించబడుచున్నది. జమ్‌ఖుద్ మహల్‌లో 7-4-66 గురువారం రాత్రి 9-30 గంటలకు. రేట్లు: రు. 7/- 5/- 3/-

ఆర్కే దేశాయ్ అండ్ కంపెనీ, 148, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ 3

ఈ దు బారక్

అఖరివారం

అత్యద్భుత ప్రణయ సన్నివేశాలుగల చిత్రం.

దర్శన్స్:

ఏ రాత్ ఫిర్ న ఆయేగి

(వయోజనులకు మాత్రమే)

తా: పృథ్వీరాజ్, షర్మిలాటాగూర్, శైలేష్‌కుమార్, ముంతాజ్, మధుమతి, హెలెన్.

దర్శకత్వం: బిజ్ సంగీతం: ఒ.పి నయ్యర్

జమ్‌ఖుద్ మహల్

(పరికండిషన్డు) హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

మరియు

మోహన్ న్యూమదన్

నిజామాబాద్ గుల్బర్గా

హనుమాన్ - రాయ్‌చూర్

—జగత్ పిక్చర్స్ రిలీజ్

ఈ దు బారక్

25వ రజతోత్సవ వారం

అత్యంత వినోదాన్నిచ్చే అద్భుత హాస్యాపేరగాథా చిత్రం

ఎన్. ఎస్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఇంగ్లిష్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

తా: నందా, మనోజ్, మహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్‌బోస్, మదన్‌పురి, హెలెన్.

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్

నారంగ్-హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

—విజయ రిలీజ్

అస్సాం కొండ ప్రాంతాలకై ప్రత్యేక మంత్రిత్వ శాఖ

శాసన సభ్యుల స్థాయీ సంఘ నిర్మాణానికి కూడా పటాస్కర్ కమిషను సిఫారసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

శాసన రచనా రంగంలో విశాల ప్రాతిపదికతో అస్సాంశాసనసభా సభ్యులతోకూడిన పర్వత ప్రాంతాల స్థాయీ సంఘం ఏర్పాటుచేయబడాలని అస్సాం కొండ ప్రాంతాల పరిస్థితుల పరిశీలనకు నియమింపబడిన పాటాస్కర్ కమిషన్ సిఫారసు చేసినట్లు తెలుస్తున్నది.

అస్సాం ప్రభుత్వంలో కొండ ప్రాంతాలకుగాను ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు కావాలని కొండ ప్రాంతాలకై ప్రత్యేకబడ్జెటు తయారు చేయాలనికూడా పటాస్కర్ కమిటీ సిఫారసు చేసింది.

పటాస్కర్ కమిషన్ 1965 ఏప్రిల్ 14న నియమింపబడింది. కేంద్ర హోం మంత్రి శ్రీ జి ఎల్. నందాకు ఈ కమిషన్ నివేదిక నిన్న అందజేయబడింది.

అస్సాం శాసన సభ్యుల స్థాయీ సంఘం కొండ ప్రాంతాల అవసరాలకు సంబంధించి అన్ని ఆదాయ ప్రతిపాదనలు. పన్నుల ప్రతిపాదనలు. శాసనాలు తయారు చేస్తుంది. వాటిని పూర్తిగా ఆమోదించి అస్సాం శాసన సభ కొత్త సంప్రదాయం సృష్టించాలని పటాస్కర్ కమిషన్ ఆశించింది. ఒకవేళ స్థాయీసంఘం, అస్సాం ప్రభుత్వాలమధ్య అభిప్రాయభేదా లేర్పడితే గవర్నరు వాటిని పరిష్కరిస్తారు. ఈ వ్యవహారాల్లో రాష్ట్రానికి గవర్నర్ రాజ్యాంగాధిపతిగా మాత్రమే కాక స్వతంత్ర నిర్ణయాధికారిగా వ్యవహరిస్తారు.

జాంధ్రి పరాభవ సం॥
చైత్రి శుద్ధ ద్వాదశి
రా 2-46 మను రా 2-50
సాయం 4-4 మొ: 5-30 వరకు
వైష్ణవ ఏకాదశి
(శాలివాహనశకము: 12-1-1888)
2-4-1966 శనివారము

గోలకొండపత్రిక

రిజిస్ట్రేషన్ నెం. 35280

2 ఏప్రిల్ 1966 శనివారం

లాల్ బహద్దుర్ స్టేడియం

—(o)—

మొన్న శ్రీరామనవమినాడు హైదరాబాదు నగరమున ఫతేమైదాన్‌లో నిర్మించిన క్రీడా కేంద్రమును (స్టేడియం) స్వర్గీయ లాల్ బహద్దుర్ శాస్త్రి జ్ఞాపకార్థము అంకితము చేయుట జరిగినది. స్వర్గీయ లాల్ బహద్దుర్ కు యీ స్టేడియం సర్వోత్తమమైన స్మారక చిహ్నముగా భాసించగలదు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు స్వర్గీయ లాల్ బహద్దుర్ అత్యంత ప్రీతిపాత్రులై యుండిరి 19.5 డిసెంబరులో ఆయన హైదరాబాదు నగరానికి విచ్చేసినప్పుడు లక్షకు మించిన ప్రజలు ఆయన ఉపన్యాసమును వినుటకు యీ స్థలముననే సమావేశమయిన సంగతి మనకందరికి బాగుగా జ్ఞప్తియున్నది; స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ అనేక ముఖ్యమైన ఉపన్యాసాలను యీ స్థలముననే చేయుండిరి; విశేషించి ఆంధ్రప్రదేశ్ ప్రారంభోత్సవ సమావేశము గూడ యీ స్థలముననే జరిగినది; పోలీసుచర్య తరువాత భారత సైన్యము యీ స్థలముననే తన విజయధ్వజము ను ప్రతిష్ఠించినది. అందుచేత భారతదేశ సరిహద్దులను రక్షించుటలో నిరుపమానమైన ధైర్యసాహసాలను ప్రదర్శించి విజయమును సాధించి తరువాత శాంతి అన్వేషణలో ఆత్మార్పణ గావించిన మహాను భావుడు, ఉదార సంభావుడు, త్యాగచరితుడు స్వర్గీయ లాల్ బహద్దుర్‌కు యీ "స్థలమే" స్మారక చిహ్నముగా నుండుట మిక్కిలి ప్రశంసనీయము.

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరమైన హైదరాబాదు లాల్ బహద్దుర్‌కు అత్యంత ప్రీతిపాత్రమై యుండినది. హైదరాబాదు నగరము భారతదేశానికి ప్రతిబింబమగుటయే అందుకు కారణము. హైదరాబాదు ఉదాత్త సంస్కృతిని స్వర్గీయ లాల్ బహద్దుర్ హర్షించి యుండిరి. ఒక్క హైదరాబాదులోనేగాక ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యపట్టణాలయిన నాగార్జున సాగర్, రాజమండ్రి, విశాఖపట్టణాలందు గూడ ఇతరులాదిగ ప్రజలు ఆయనకు సుస్వాగతమిచ్చి యుండిరి. ఆంధ్రప్రదేశ్ యేర్పాటు తరువాత రాజధాని నగరములో జరిగిన నిర్మాణములలో ఫతేమైదాన్‌లోని స్టేడియం అగ్రగణ్యమయినది ఇటువంటి ఉత్తమ నిర్మాణమును ఆంధ్రప్రదేశ్ ప్రజల పక్షాన రాజధాని నగరములో లాల్ బహద్దుర్ నామాంకితము చేయుట అత్యంత సముచితమయిన, శోభస్కరమయిన సంఘటన.

ఫతేమైదాన్ స్టేడియం అనగా విజయస్థలి. క్రీడారంగము. బహద్దుర్ అనగా పరాక్రమశాలి. అందుచేత యీ క్రీడారంగమును పరాక్రమమూర్తియైన లాల్ బహద్దుర్‌కు అంకితము చేయుటలో స్పోర్ట్స్ కౌన్సిల్ అధికార వర్గము ఉచితజ్ఞతను ప్రదర్శించినది. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులయిన శ్రీ కామరాజ్ స్వయముగా యీ అంకితోత్సవమును గావించుట సందర్భ శుద్ధితో కూడిన సంఘటన. ఈ సమావేశానికి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహించుట, సమావేశములో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు పాల్గొనుట సముచితముగా నున్నది. స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షులయిన ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి యీ సందర్భములో చాల చక్కని ఉపన్యాసము గావించినారు. శ్రీ లాల్ బహద్దుర్ సద్గుణ సంపత్తిని వివరించుచు శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పిన సంగతులు రాజకీయ రంగములో పనిచేయు వారందరును సర్వదా జ్ఞాపకముంచుకొనవలసినట్టివి. అన్నిటికన్న ముఖ్యముగా స్వర్గీయ లాల్ బహద్దుర్ స్వయముగా క్రీడాకారులై యుండిరనియు, రాజకీయ రంగములో గూడ ఆయన క్రీడాకారుని చిత్తవృత్తిని (స్పోర్ట్స్‌మన్ స్పిరిట్) కలిగి యుండిరని శ్రీ రామచంద్రారెడ్డిగారు చెప్పిన సంగతి మిక్కిలి విలువగలది. ఈనాడు రాజకీయ రంగములో పనిచేయు వారందరు యిటువంటి చిత్తవృత్తిని అలవర్చుకొనుట దేశానికి శ్రేయస్కరము కాగలదు. సకాలములో సరియైన సంగతిని రాజకీయవాదులకు జ్ఞప్తిచేసిన శ్రీ రామచంద్రారెడ్డిగారు ప్రశంసనీయులై ఉన్నారు. ఈనాడు మనశాసనసభలలోను, యితరత్రా జరుగుచున్న సంఘటనల దృష్ట్యా రాజకీయ వాదులకు క్రీడాకారుని చిత్తవృత్తి అత్యంత అవసరమై యున్నది. లోకసభవరకు గూడ వ్యాపించిన వ్యాధికి చికిత్స చేయుటలో ఆలస్యము జరుగరాదు.

మామిడిపూడి వెంకట రంగయ్య, పాటిబండ మాధవశర్మలకు సన్మానం

రిజర్వు బ్యాంకు తెలుగు సమితి ఉగాది వేడుక

హైదరాబాదు, ఏప్రిల్ 1

ఉగాదిపండుగరోజు రిజర్వుబ్యాంకు తెలుగు సమితి ప్రసిద్ధ చరిత్రకారులు శ్రీ మామిడిపూడి వెంకట రంగయ్య, పండిత కవి శ్రీ పాటిబండ మాధవ శర్మలను సత్కరించి ఉగాది వేడుకచేసికొన్నారు. సభకు శ్రీ విశ్వనాథరావు అధ్యక్షత వహించారు శ్రీ రోహిణీకుమార్ తమ తెలుగు సమితి వార్షిక నివేదిక సమర్పించారు

రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, రచయిత శ్రీ దాశరథి ప్రభృతుల సందేశాలను శ్రీ వి. హెచ్ హనుమంతరావు చదివారు.

శ్రీ రోహిణీకుమార్ తాను రచించిన "అగ్నిశిఖలు" ఖండకావ్యం నుండి కొన్ని భాగాలు గానంచేశారు. శ్రీ శ్రీ కరయ్య, శ్రీ శాస్త్రి తమ తమ గేయాలు వినిపించగా శ్రీ విద్యాసాగర్ ఉగాదికి ఆహ్వానం పలికారు.

తదుపరి ఆగరు చందన తాంబూలాది సత్కారాలతో శ్రీమామిడిపూడి వారికి, శ్రీ పాటిబండ వారికి దుశ్శాలువలుకప్పారు.

శ్రీ వెంకటరంగయ్య ఆంధ్రదేశ చరిత్రను సంక్షిప్తముగా విశదీకరించి తమ అనుభవసారకమైన చారిత్రిక పరిశోధనలను ఉట్టంకించారు.

శ్రీ పాటిబండ మాధవశర్మ తమ గురుతుల్యులయిన మామిడిపూడి వారి సమక్షంలో తమకు సన్మానం జరుగుట తమ పురాకృత సుకృత విశేషమే నన్నారు.

పిమ్మట శ్రీ శాస్త్రి, శ్రీ శాయిబాబు, కుమారి లక్ష్మి లలిత సంగీతం వినిపించారు.



సికిందరాబాదు రైల్వేస్టేషన్‌లో ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్‌కు ఈనెల 27 న ముఖ్యమంత్రి ప్రభృతులు స్వాగతం చెప్పారు.

తెలంగాణపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

శాసనమండలిలో శ్రీ వి. వి. రామవాచారివిమర్శ

హైదరాబాద్, మార్చి 30

రాష్ట్రప్రభుత్వం తెలంగాణ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడంలేదని నిన్న శాసనమండలి సోఆర్థిక పరిశీలన మంత్రిమండలి. చెన్నారెడ్డి చెప్పారు.

1965-66 సప్లిమెంటరీ అంచనాల వ్యయంపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ యస్.టి.వోలకు, ప్రభుత్వానికి కుదిరిన ఒప్పందాన్ని అక్షరాల అమలు జరిపి, డి ఎ; సిటీకంపన్సెటరీ అలవెన్సులు తప్పకుండా ఇవ్వగలమని హామీ ఇచ్చారు.

విశాఖపట్టణంలోని హిందుస్థాన్ నౌకానిర్మాణ సంస్థపట్ల రాష్ట్రప్రభుత్వం శ్రద్ధవహించడంలేదని శ్రీ ఎన్. సోమయాజులుచేసిన ఫిర్యాదుకు సమాధానమిస్తూ ఆ సంస్థ కేంద్రానికి చెందినదని, కేంద్రం ఆ విషయంలో రాష్ట్రప్రభుత్వంతో చర్చించడం అవసరమని పరిశీలన మంత్రి చెప్పారు.

ఏకసభ్య వేతన నిర్ణాయక సంఘం సక్రమముగానే పనిచేసిందని, తొలి నివేదికను అందజేసిన వెంటనే అమలు జరపడం జరిగిందని మంత్రి సమాధానమిచ్చారు.

చిత్తూరులో అకలి చావులు

చిత్తూరు జిల్లాలో ఆకలి చావులు సంభవించాయని శ్రీ బి. సదాశివన్ ఫిర్యాదుచేయగా ఆ విషయం చాలా తీవ్రమైనదని, వివరాలు అందజేస్తే తాను దర్యాప్తుజరుపగలనని, వెంటనే కొరత ప్రాంతాలకు ధాన్యం ఇతర ఆహార ధాన్యాలను పంపించే ఏర్పాటు చేయగలనని మంత్రి హామీ ఇచ్చారు.

ఆర్.టి.సి. ఉద్యోగులఆందోళన

శ్రీ మక్దూం మొహిద్దీన్ చర్చను ప్రారంభిస్తూ ఆర్.టి.సి సంస్థ, ఉద్యోగుల వివాదంలో ప్రభుత్వం జోక్యం చేసుకోడం అవసరమని కోరారు.

ఆర్.టి.సి. రూ. 4 కోట్ల లాభాలను ఆర్జించినదని, ఉద్యోగుల కరువు భత్యం పెంచడం తప్పనిసరి అవసరమని ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణపట్ల అశ్రద్ధ

శ్రీ వి. వి. రామవాచారి ప్రసంగిస్తూ తెలంగాణ ప్రాంతంలో రూ. 14 కోట్ల మిగులు ప్రభుత్వానికివున్నా ప్రభుత్వం తెలంగాణపట్ల నిర్లక్ష్యం వహించిందని నిశితంగావిమర్శించారు. ఆంధ్రప్రాంతంతో పోల్చి చూస్తే తెలంగాణ మరీ వెనుకబడిన ప్రాంతముగా వుందని, సమానముగా అభివృద్ధికి కృషి జరుగడంలేదని ఆయన ఆరోపించారు.

నాల్గో ప్రణాళికా కాలంలో పోదం పాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని, తెలంగాణ ప్రజలు కోరుతున్నారని వారు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు ఆర్. టి. సి: విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగుల డిమాండ్లను శ్రీ రామవాచారిసంపూర్ణంగాబలపర్చారు.

తొండలగోపవరములో కలరా

రెండు దినాలలో 10 మంది మృతి

ఎర్రుపాలెం, ఏప్రిల్ 1

మధిర తాలూకా తొండల గోపవరము కార్మిక వాడలో కలరా వ్యాపించి గత రెండు దినాలలో పది మంది చనిపోయారని తెలుస్తున్నది నిన్న 9 మంది చనిపోయారనీ, నేడు వచ్చిన 8 కేసులలో ఒకరోగి చనిపోయాడనీ తెలుపబడింది.

శ్రీ రోహిణీకుమార్, "చీకటి లోతులు" నాటకములోని చివరి దృశ్యాన్ని ఏకపాత్రాభినయముగా ప్రదర్శించారు. శ్రీ రోహిణీకుమార్ వందన సమర్పణతో సభ ముగిసినది.

కేరళ ఉద్యోగులకు జనవరి నుండి వేతనాల హెచ్చింపు

కనీస వేతనం రు. 100, గరిష్ఠ వేతనం రు. 1700: ఏటా 8.21 కోట్లు అదనపు వ్యయం

త్రివేండ్రం, ఏప్రిల్ 1

కేరళ రాష్ట్రంలోగల 260 వేల ప్రభుత్వోద్యోగుల వేతనాలూ హెచ్చించబడ్డాయి. ఇందువల్ల ప్రభుత్వానికి అదనముగా ఏటా 8 21 కోట్లు ఖర్చవుతుంది.

కేరళ గవర్నరు పలవోదారు శ్రీ ఎస్. ఇ.ఎస్. రాఘవాచారి ఈ సమాచారాన్ని నిన్న పత్రికా విలేఖరులకు వెల్లడిస్తూ ఉన్నత వేతనం స్థాయిఉన్న ఉద్యోగుల విషయంలో స్వల్పముగా మార్పులుచేస్తూ వేతనాల సంఘము సిఫార్సులన్నింటినీ కేరళ ప్రభుత్వము ఆమోదించినట్లు తెలిపారు.

కేరళలో ఇప్పుడు అతితక్కువ వేతనపు ఉద్యోగికి కరువుభత్యము కలుపుకొని రు. 85 వస్తున్నాయి. ఈ వేతనాల హెచ్చింపువల్ల ఈ మొత్తము రు. 100కు పెరుగుతుంది. అధికవేతనం పొందే అధికారి వేతనం రు. 1500 నుండి రు. 1700కు పెంచారు.

1966 జనవరి 1 నుండి ఈ కొత్త వేతనాల స్కేళ్ళు అమలులోకి వస్తున్నాయి.

.....

అమెరికానుంచి గంధకం సరఫరా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1

ప్రస్తుతం ఇండియాలో గంధకం కొరత తీర్చటానికి త్వరలో అమెరికా నుంచి 7500 టన్నుల గంధకం రాబోతున్నది. 12 లక్షల రూపాయలు (260,000 డాలర్లు) కిమ్మత్తుచేసే ఈ గంధకం ఎస్. ఎస్. ప్రిన్ హోర్నర్ అనే నౌకలో ఏప్రిల్ నెలారంభంలో కలకత్తా రేవు చేరగలదనుకొంటున్నారు. ఇండియాకు అమెరికా నాన్-ప్రాజెక్టు అప్పుగా ఇచ్చిన ధనంనుంచి ఈ సరఫరా జరుగుతున్నది.

ఇండియా దిగుమతి చేసుకోనే గంధకంలో దాదాపు 80 శాతం ఎరువుల తయారీకి వినియోగిస్తారు ప్రస్తుతం ఇండియాలోని అనేక ఎరువుల కర్మాగారాలు ముడిపదార్థాల కొరత కారణంగా పూర్తి ఉత్పత్తుల సాగించలేకపోతున్నాయి.

ఎరువుల దిగుమతులకుగాను అమెరికా ఇండియాకు ఇటీవల 5 కోట్ల డాలర్లు (28 కోట్ల 80 లక్షల రూపాయలు) అప్పు ఇచ్చింది. ఇంకా ఇండియాలో ఎరువుల ఉత్పత్తికి కూడా అమెరికా సహాయం చేస్తున్నది. ట్రాంబేలోనూ, విశాఖపట్నంలోనూ రెండు పెద్ద ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణానికి కూడా అమెరికా సహాయం చేస్తున్నది.

నాటో రాజ్యాలకు ఏడాది నోటీసు

తమ స్థావరాలు తొలగించాలని ఫ్రాన్సు మెమోరాండం

పారిస్, ఏప్రిల్ 1

నాటో సైనిక కూటమి సంస్థకు చెందిన రాజ్యాలు తమ స్థావరాల్ని ఏడాదిలోగా ఫ్రాన్స్‌నుండి తొలగించి వేయాలని ఫ్రెంచి ప్రభుత్వం కూటమి రాజ్యాలకు నోటీసు నిచ్చింది.

1967 ఏప్రిల్ 1 లోగా నాటో రాజ్యాలు ఫ్రాన్స్‌లోగల తమ తమ స్థావరాల్ని ఎత్తివేయాలని 14 నాటో రాజ్యాలకు ఫ్రాన్స్ మెమోరాండము అందజేసింది. అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఇటలీలకు, మరి పది రాజ్యాలకు ఈ మెమోరాండము మార్చి 29న అందజేయబడింది.

"రాగ వైశాఖి" అంకితావిష్కరణోత్సవం

శ్రీ బోయిభీమన్న కవితా వైభవ ప్రశంసలు

హైదరాబాదు, ఏప్రిల్ 1

శ్రీ బోయిభీమన్న రచించిన శృంగారలేఖా కావ్యం 'రాగవైశాఖి' అంకిత, ఆవిష్కరణోత్సవాలు ఇటీవల శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం ఆవరణలో ఆంధ్ర సారస్వత పరిషత్తు సుఖిలానికేతన్‌ల ఆధ్వర్యాన జరిగాయి. పబ్లిక్ వర్క్సు శాఖా మాత్యులు శ్రీ టి. వి. రాఘవులు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ భీమన్న కలంనించి వెలువడ్డ ప్రతి రచనా చైతన్య స్ఫూర్తితో వెల్లివిరుస్తుందని సమాజానికొక వినూత్న సందేశాన్ని అందిస్తుందని శ్రీ రాఘవులు తమ అధ్యక్షోపన్యాసంలో ఉద్ఘాటించారు.

శ్రీ కె. బాపురెడ్డి స్వాగతం చెప్పారు.

తెలుగులో ఇంతవరకు వెలువడ్డ లేఖా సాహిత్యంలోనేకాక ఆధునిక సాహిత్యంలోనే ఈ "రాగవైశాఖి" అగ్రస్థానం పొందుతుందనడంలో అతిశయోక్తి లేదని ఇది ఉత్తమమోత్తమైన శాస్త్రీయ గంధమనీ దైవీయమైన సత్యసుందర ప్రణయ స్వరూపాన్ని శ్రీ భీమన్న అద్భుతంగా దీనిలో ఆవిష్కృతంచేశారనీ సంస్కృతి శాఖా మాత్యుకు శ్రీ ఎం. ఆర్. అప్పారావు అభిప్రాయపడ్డారు.

విద్యాధికులు, సాహిత్య ప్రియులైన విశాఖపట్టణం వాస్తవ్యులు శ్రీ కె. పట్టాభిరామిరెడ్డికి తమ కావ్యాన్ని అంకితమిస్తూ రచయిత శ్రీ భీమన్న శృంగారమనేది పవిత్రమైనదని దైవీయమైనదని రక్తమాంసముల నుంచి ముక్తినిలోకే సాధారణ ముముక్షుభావంతో కాక ముక్తిపథ అనుభూతితో ప్రాణి వ కావ్యమిది అనీ వివరించారు.

కావ్య ప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగిస్తూ డా॥ దివాకర్ల వెంకటావధాని "రాగవైశాఖి" కావ్యం అపూర్వ రచనని అందులోకనిపించిన్నోన్నో వేదాంత విషయాలను శాస్త్రీయ చింతనలను జీవిత సమస్యలను శృంగార భావాలను మధుర మనోజ్ఞంగా పొందుపరచారని అన్నారు.

తరువాత డా॥ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ కావ్యంలోని ప్రతి లేఖ ఒక మహత్తర కావ్యం ఖండమని, కవులను సహితము దిగ్భ్రమకొలిపే రమణీయ కల్పనలెన్నో ఈ కావ్యం నిండా కానవస్తాయనీ అన్నారు.

శ్రీ భీమన్న కవిత్వంలోని గొప్పతనాన్ని శ్రీ దేవులపల్లి రామానుజరావు వివరించారు. కృతికర్తను అభినందిస్తూ కళా ప్రపూర్ణ డా॥ గిడుగు వెంకటరామమూర్తి సంస్కృతంలో అశువుగా శ్లోకం పఠించారు. శ్రీ కల్లూరి సుబ్బారావు కూడా కవిని దీవించారు

శ్రీ వాత్సవ ఉపన్యసిస్తూ రచయిత ఈ కావ్యంలో ఇతర విషయాలతోపాటు శృంగార స్వరూపాన్ని నిర్భయంగాను కవితామయంగాను అభివర్ణించడం విశేషమని చెప్పారు.

రాగవైశాఖి ఆంధ్ర సాహిత్యంలో ఒక అపూర్వ సృష్టిఅనీ కవి ఈ గ్రంథంలో త్యసత్యమైన విషయాలను అతర సాధ్యమైన విధంగా వర్ణించారనీ డా॥ అరిపిరాల విశ్వం వక్కాణించారు

శ్రీమతి హైమవతి వందన సమర్పణచేశారు.

కేసు నెంబరు D/770/66 రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గారి కార్యాలయము లోధన్

ప్రకటన

తేది: 21-3-1966

విషయము:- హైదరాబాద్- కౌలుదారి చట్టము యొక్క 88 వ విభాగము, ఉపభాగము B ననుసరించి సర్వేనెంబరు 148/6 ఆచన్‌వల్లి గ్రామములోని భూమిని అమ్మినట్లుగ సర్టిఫికెటు ఇచ్చుట గురించి.

ఇందుమూలమున తెలియజేయుట యేమనగా శ్రీ శ్రీరామమూర్తి తండ్రి వెంకటరత్నం అను ఆచనవల్లి గ్రామము లోధన్ తాలూకా, ఆచన్‌వల్లి గ్రామములో గల సర్వేనెంబరు 148/6. 2 యకరముల 20 గుంట్ల విస్తీర్ణము గల భూమికి శ్రీ గజ్జెలవీరయ్యఅను నతడు పట్టేదార్ గాయుండి శ్రీ శ్రీరామమూర్తి రక్షిత కౌలుదారుకు పై నుదహరించిన భూమిని రూ. 800/- (అక్షరాల మూడు వందల రూపాయిలు) లకు అమ్మినట్లు ఎగ్రిమెంట్ వ్రాయించి ఇచ్చినాడు. మరియు అమ్మకపు మొత్తమునుండి రూ. 250-00 (రూపాయిలు రెండు వందలయాభై) శ్రీ గజ్జెల ఈరయ్యకు చెల్లించవలసినది. మిగతా రూపాయిలు 50/- ఇప్పుడు చెల్లించుటకు సిద్ధముగాయుండి, 1950 హైదరాబాద్ కౌలుదారి చట్టము 88 వ విభాగము B ఉపభాగముకింద అమ్మకము సర్టిఫికెటు జారీచేయవలయునని హైకోర్టువారిని కోరబడినది. కావున శ్రీ గజ్జెల ఈరయ్య భూస్వామి లేక పై భూమిపై యేఇతరులకుగాని యేమైన ఆక్షేపణ కల్గియున్న యెడల తేది: 30-4-1966 లోగ వ్యక్తిగతముగ గానీ, లేదా ప్లీడరుద్వారాగాని, ఈ కార్యాలయములో హాజరై ఆక్షేపణలను, అందుకు తగిన సాక్ష్యాలను పైకోర్టువారికి నివేదించవలయును. పై నుదహరించిన గడువు మీరినతరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు. గడువులోగ యెవ్వరుకూడ ఆక్షేపణలను నివేదించనియెడల ఈ కార్యాలయములో జాబితాలు చేసిన రికార్డుననుసరించి చట్టరీత్యా సర్టిఫికెట్టు ఇవ్వబడును.

తేది: 21-3-1966
స్థలము: లోధన్

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు
లోధన్.

టెండర్ నోటీసు

హైదరాబాద్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యోగ పథకములు) కార్యాలయంలో లభించునట్టి వేస్టుకార్డులోర్డు కటింగ్, కాళ్ళ పేపర్ కటింగ్, మిల్ బోర్డు కటింగ్స్ తీసుకొనివేళ్లుటకై 6 మాసములకు రేటు కంట్రాక్టు ప్రవేశమునకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

సీల్డుటెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది 10-4-66 సా॥ 3-30.

టెండర్లు అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యోగపథకాలు) కు అడ్రసుచేస్తూ కవరుపైన టెండర్ ఎంక్వయరీ నెంబరు పేర్కొనవలెను డబ్బుచెల్లించి నిల్వయున్నప్పుడు వస్తువుల తీసుకొని వెళ్ళవలెను. చెల్లించిన టెండరుదారుచే సెక్యూరిటీ డిపాజిట్ గా రు. 500/- తీసుకోబడును.

(సయ్యద్ అజ్మతుల్లా)
అసిస్టెంట్ డైరెక్టర్,
(ఉద్యోగపథకాలు)

దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణంలో యాత్రికుల ప్రత్యేక టూరిస్ట్ బస్

11, 12 రోజులలో దిగువ నుదాహరించిన 21 పుణ్యక్షేత్రముల ద్వారా 1500 మైళ్ళు ప్రయాణం చేయబడును. నాగార్జునసాగర్, శ్రీశైలం, మహానంది, అహోబిలం, ప్రహ్మంగారిమఠం, కడప, తిరుమల, తిరుపతి, తిరుకాళహస్తి, నెల్లూరు, కొత్తపట్నం, మంగళగిరి, విజయవాడ, భద్రాచలం, ఖమ్మం, వరంగల్, రామప్పగుడి, వేములవాడ, యాదగిరిగుట్ట, కొలిపాక.

భోజనవసతులతో సహా ప్రయాణపుచార్జీ మనిషికి: రు. 100/-

బస్సు 15-4-66 ఉ॥ 10-0 గం॥ హైదరాబాద్ హిమాయత్‌నగర్ బాలాజీభవన్ నుండి బయలుదేరును

దరఖాస్తు మరియు పైకమును "ఎడిటర్, ఆరాధన, హిమాయత్‌నగర్, హైదరాబాద్-29" కి 11-4-66 సా॥ 5-0 గం॥ లోపు అందజేయవలెను. హిందూదేవాదాయ ధర్మాదాయ పరిపాలనాశాఖచే అర్హత ఏర్పాటు చేయబడును. ఇతర వివరములకై "ఎడిటర్ ఆరాధన" ఫోన్: 32712 ద్వారా సంప్రదించవచ్చును.

సి. రామాయణచెట్టి ఐ ఎ ఎస్.
కమిషనర్, హిందూదేవాదాయ, ధర్మాదాయ పరిపాలనాశాఖ హైదరాబాద్

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు



ఒక వేళ మీరు చిన్న తనములో తెడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తినుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్తరోగములను నయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గం॥లలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవలెనే శాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు

సంప్రదించు సమయము .. ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరీస్‌రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

నడుమూడండి

శ్రీరామా ప్రొడక్షన్స్

పల్నాటియుద్ధము

శ్రీ కె. విశ్వనాథ్ రాజుబాబు కె. రాజేశ్వరరావు

రీగల్ - హైదరాబాద్

